క్లుప్తంగా

ఘనంగా చిప్స్ కళాశాల 20 వ వార్షికోత్సవం



గుంటూరు రూరల్: నగర శివారుల్లోని చౌడవరంలోని చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల 20వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కె.గంగాధరరావు మాట్లాడుతూ ఫార్మసీ రంగానికి కృత్రిమ మేధ తోడైతే అద్భుతాలు సృష్టించ వచ్చన్నారు. సెంట్రల్ రీసెర్చ్ లాబొరేటరీ, రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ వి దివాన్, ఎన్ఆర్ఐ హాస్పిటల్ డెప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కేవీఎస్ కుమార్‌చౌదరి మాట్లాడారు. ఈ సందర్భంగా అకడమిక్స్‌లో నైపుణ్యం చూపించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు నగదు రూపంలో బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర్, కళాశాల కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ సీఎన్ శ్రీనివాస్, కోశాధికారి ఆర్.గోపాలకృష్ణ, సహా కార్యదర్శి చుక్కపల్లి రమేష్ పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బలసాని

గుంటూరు రూరల్: అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ అని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ తెలిపారు. శనివారం ఏటుకూరు బైపాస్‌లోని నియోజకవర్గం కార్యాలయంలో జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

ఎన్జీరంగా వర్సిటీలో..

గుంటూరు రూరల్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లాం పాంలో స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీ రామచంద్రరావు ఆయన సేవలను కొనియాడారు.

పెదకాకాని: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, గ్రంథాలయంలో శనివారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి, చిత్రపటాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడారు. పెదకాకాని మండలంలోని వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని, తక్కెళ్లపాడు తదితర గ్రామాల్లో ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు.

ప్రత్తిపాడులో..

గుంటూరు రూరల్: ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడులో పేదల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి శనివారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



వ్యవసాయ వర్సిటీలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు



కాకుమానులో నివాళులర్పిస్తున్న తహసీల్దార్ వెంకటస్వామి

కాకుమాను మండలంలో...

కాకుమాను: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి తహసీల్దార్ బి.వెంకటస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చేబ్రోలులో..

చేబ్రోలు: సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన జగ్జీవన్‌రామ్ ఆదర్శనీయుడని సినీ దర్శకులు దిలీప్‌రాజా అన్నారు. చేబ్రోలు మండలంలోని వివిధ గ్రామాల్లో జయంతి నిర్వహించారు.



పెదకాకానిలో నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు

చేబ్రోలు, శేకూరు గ్రామాల్లోని జగజీవన్‌రామ్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్‌కు చిత్రపటం వద్ద నివాళుర్పిస్తున్న నాయకులు



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ కార్యదర్శి రామకృష్ణ

పొన్నూరు: మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు జగ్జీవన్‌రామ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు నివాళులర్పించారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి వైఎస్సార్ సీపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీల మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్‌ను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకుసాగాలని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షురాలు డాక్టర్ రూత్ రాణి మాట్లాడుతూ దేశంలోని పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయులు జగ్జీవన్‌రామ్ అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, యందేటి వెంకట సుబ్బయ్య, గేరా సంజీవ్, శ్యామ్, అమిరినేని సాంబశివరావు, మూర్తిరాజు, దేవరకొండ గోపి, సుషోబిత, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పాల్గొని పట్టణంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె. రామకృష్ణ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, పలు సంఘాల నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో..

పట్టణ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం రేపల్లె బస్ స్టాప్ వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ మహమ్మద్ జియావుల్‌హక్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాములోరి కల్యాణం చూతము రారండి..



అలంకరణలో స్వామివారు



విద్యుత్ కాంతులలో తెలగపాలెం కోదండ రామాలయం

పొన్నూరు: శ్రీ రామనవమి ఉత్సవాలు, రాములోరి కల్యాణానికి పట్టణంలోని తెలగపాలెం కోదండ రామాలయం ముస్తాబైంది. ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీరామ నవమి పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. సాయంత్రం 5 గంటలకు ఉత్సవమూర్తులకు ఊరేగింపు నిర్వహించనున్నారు. సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ శాశ్వత ధర్మకర్త ఆకుల వెంకటేశ్వరరావు, అధ్యక్షులు అల్లం సాంబశివరావు తెలిపారు.

ప్రతి ఒక్కరికీ దేవ దేవుని ఆశీస్సులు



పెదకాకాని: దేవ దేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని నంబూరు ఆర్‌సీఎం చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ పూదోట నవీన్‌కుమార్ అన్నారు. పెదకాకాని మండలంలోని నంబూరు విజయభాస్కర్‌నగర్ ఏసు తిరు హృదయ దేవాలయం నుంచి విజయవాడ గుణదల మేరీ మాత ఆలయం వరకూ శనివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సీఎం చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ పూదోట నవీన్‌కుమార్, చర్చి కన్వీనర్ కూచిపూడి మోహన్‌రావు, కోడూరి కనకరాజు పాదయాత్ర ప్రారంభించారు. తొలుత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం పాదయాత్ర బయలుదేరింది.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

పెదకాకాని: కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి అన్నారు. పెదకాకాని మహిళా సమాఖ్య సమావేశం శనివారం సగరపాలెంలో నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్.విజయలక్ష్మి, విజయ, సాంబ మల్లేశ్వరి, శారద, కోటేశ్వరి, దుర్గ, శంకరమ్మ, అరుణ పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు



గుంటూరు రూరల్: మండలంలోని వెంగళాయపాలెంలో కార్పొరేషన్ స్థలంలో ఆక్రమణలను శనివారం తొలగించారు. గ్రామంలోని కోనేరు సమీపంలో గత కొన్ని నెలలుగా పలువురు ఆక్రమించి నిర్మాణాలను ఏర్పాటు చేసుకున్నారు. విషయం తెలిసిన మున్సిపల్ అధికారులు అక్రమ ఆక్రమణల నిర్మూలన దళంతో, పొక్లెయిన్‌తో నిర్మాణాలను తొలగించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గేదెల యాజమాన్యంపై అవగాహన సదస్సు

గుంటూరు రూరల్: రైతులకు పాడిలో అధిక ఆదాయం పెరగాలంటె గేదెలు ఈత ఈనిన మూడు నెలలో చూడి కట్టించాలని శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, లాం ఫాం కృషి విజ్ఞాన కేంద్రం పశువైద్య శాస్త్రవేత్త డాక్టర్ సౌజన్యలక్ష్మి తెలిపారు. శనివారం మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో రైతులకు గేదెలలో పడ్డల యాజమాన్యం పద్ధతులపై ఉత్తమ రైతు వంగా నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టికి కృషి



గుంటూరు రూరల్: చెత్తనుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి గ్రామాల్లోని గ్రీన్ అంబాసిడర్లు కృషి చేయాలని ఎస్బీఎం ప్రాజెక్ట్ స్టేట్ కోఆర్డినేటర్ పీ మాధురి తెలిపారు. శనివారం చల్లావారిపాలెం గ్రామంలో ఆమె పర్యటించి ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను సందర్శించారు. చెత్త సేకరణ, తడిచెత్త పొడి చెత్తను వేరు చేయటం, వాటి నుంచి ఎరువుల తయారీ విధానాన్ని గ్రీన్ అంబాసిడర్లుకు వివరించారు. అదే విధంగా రికార్డ్సు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, సర్పంచి ఆరుదల సాంబశివరావు పాల్గొన్నారు.